# యేసువలె క్రొత్త నాయకులకు శిక్షణనిచ్చుట :

## ఒక తండ్రి కుమారులను తీర్చిదిద్దినట్టుగా క్రొత్త నాయకులను తయారు చేయండి.

పిల్లలకు బోధించేవారు T3b చదివి అధ్యయనం చేయాలి

**1. క్రొత్త నాయకులకు శిక్షణ నివ్వడానికి మిమ్ములను మీరు ప్రార్థనతోనూ దేవుని వాక్యంతోనూ సిద్ధపర్చుకొండి :**

"పరలోకమందున్న తండ్రీ! నీ కుమారుడైన యేసు క్రొత్త నాయకులకు శిక్షణనిచ్చి, దానినెలా చేయాలో మాకు చూపించాడు. ఆయన అపొస్తలుడైన పౌలు కూడ ఆ విధానాన్ని మాకు చూపించాడు. క్రొత్త సంఘాలకు మరియు సహవాసాలకు కాపరులుగా ఉండగల క్రొత్త నాయకులను తయారుచేయడానికి మాకు శక్తిసామర్థ్యాలను దయచేయి."



**మార్కు 6:1–6లో** యేసు ఒక పెద్ద గుంపుకు బోధించినప్పుడు ఏం జరిగిందో చూడండి.

- యేసు మాటలకు ప్రజలెలా స్పదించారు? *(వారు ఆశ్చర్యంతో విన్నారు 2వ వచనం)*
- యేసు మాటలువిన్న తర్వాత కొందరు ఎలా స్పందించారు? *(ఎదురు తిరిగే పద్ధతిలో 3వ వచనం, అపనమ్మకంతో 6వ వచనం)*

**మార్కు 6:7–13లో** చిన్న గుంపులలో యేసు క్రొత్త నాయకులకు ఎలా శిక్షణనిచ్చాడో చూడండి.

- శిక్షణలో నున్న బృందాలెంత పెద్దవి *(మొత్తం మీద 12గురు, ఇద్దరిద్దరుగా విభజించబడ్డారు. 7వ వచనం)*
- యేసు తాను శిక్షణనిస్తున్న శిష్యులతో ఏం చేశాడు? *(వారు తమ పని చేయడానికి ఆయన వారికి అధికారమిచ్చాడు 7వ వచనం. మరియు తమ పనిని ఎలా చేయాలో ఆయన వారికి బోధించాడు 8వ వచనం)*
- యేసు శిక్షణనిచ్చిన నాయకులు ఎంత సమయం తర్వాత కాపరులుగా బాధ్యతలు నిర్వర్తించారు? *(వెంటనే, 12వ వచనం)*
- యేసు శిష్యులు మొట్టమొదటిసారిగా ప్రయాణంచేసినప్పుడు ఏం చేశారు? *(సువార్తనందించారు, స్వస్థతపర్చారు)*
- యేసు తాను శిక్షణనిస్తున్న శిష్యులకు ఆర్థిక సహాయం చేశాడా? *(లేదు. తమతోపాటు ఎక్కువ సామాగ్రి తీసుకొని వెళ్ళొద్దని అన్నాడు 8వ వచనం)*
- తాము నేర్చుకొన్న విషయాలను యేసు శిష్యులు ఎక్కడ ఆచరణలో పెట్టారు? *(గ్రామంలో మరియు గృహాలలో)*

**మార్కు 6:30–32లో** యేసు శిష్యులు తిరిగి ఆయన వద్దకు వచ్చినప్పుడు ఏం జరిగిందో చూడండి

- యేసు శిష్యులు ఆయనకు ఏం చెప్పారు? *(తాము ఏం చేశారో ఏం బోధించారో చెప్పారు)*

- యేసు తమ మాటలు విన్న తర్వాత వారు ఎక్కడికి వెళ్లారు? *(వారు విశ్రాంతి తీసుకోవడానికి ఒక నియమిత ప్రదేశానికి వెళ్ళారు)*

## యేసు శిక్షణా విధానంలో ఐదు సూత్రాలు

- పెద్దపెద్ద సమూహాలకు బోధిస్తే సరిపోదు. శిష్యులు తమ సంఘం యొక్క కార్యక్రమాలను వివరించినప్పుడు ప్రతి ఒక్కరి నివేదికను వినగలిగినంత చిన్న గుంపులో కూడా శిక్షణ నివ్వాలి.
- తాము నేర్చుకొన్న విషయాలను వెంటనే క్రియాశీలకంగా ఆచరణలో పెట్టగలిగే వారికి శిక్షణనివ్వాలి.
- తమ పనిని తాము చేయగలిగిన అధికారాన్ని మీ శిష్యులకివ్వాలి అయితే ఏ విధంగా ఎక్కడ పనిచేయాలో వారికి సూచనలివ్వాలి.
- వారు కొంత పనిచేసిన తర్వాత వారేం చేశారో, ఏం బోధించారో అడిగి తెలుసుకొండి.
- సేవకులు కొంత సేదదీరి మరింతగా నేర్చుకోవడానికి వీలుగా అప్పుడప్పుడు “రిట్రీట్”లను ఏర్పాటు చేయండి.

**2 తిమోతి 2:1–2లో** ఎవరు ఎవరికి శిక్షణ నివ్వాలో తెలుసుకొండి.

- పౌలుకు తిమోతితో ఉన్న సంబంధాన్ని వివరించండి. *(తన కుమారునికి శిక్షణనిచ్చిన తండ్రి వంటి అనుబంధం)*
- పౌలు ఎవరికి శిక్షణ నిచ్చాడు? *(తిమోతి, సీల మరియు తీతుకాక ఇంకెంతో మందికి)*
- తిమోతి ఎవరికి శిక్షణ నివ్వవల్సి ఉంది? *(నమ్మకమైన మనుష్యులు)*
- నమ్మకమైన మనుషులు ఎవరికి శిక్షణ నివ్వాలి? *(ఇతరులకు)*
- శిక్షణా శృంఖలంలోని నాలుగు ప్రధాన బిందువులెన్ని? *(నాలుగు : పౌలు, తిమోతి, నమ్మకమైన మనుషులు, మరియు ఇతరులు)*

**కొలస్సి 1:1–9 మరియు 4:15–18లో** పౌలు నాయకులకు ఏ విధంగా శిక్షణనిచ్చాడో చూడండి?

- పౌలు ప్రధానంగా శిక్షణనిచ్చింది ఎవరికి? *(తిమోతికి మొదటి వచనం)*
- పౌలు తిమోతిలు జత పనివారిగా ఎవరికి శిక్షణనిచ్చారు? *(ఎఫఫ్రా, 7వ వచనం)*
- కొలస్సయిలోని విశ్వాసులకు ఎవరు బోధించారు? *(ఎఫఫ్రా, 7వ వచనం అతడు కొలస్సయుల ఎదుగుదలను మరియు వారి అవసరాలను తిమోతికి పౌలుకు తెలియజేశాడు)*
- కొలస్సయులకు పత్రికలు వ్రాయడం మాత్రమేకాక పౌలు మరియు తిమోతి వారికి ఏ విధంగా పరిచర్య చేశారు? *(వారి కొరకు ప్రార్థించారు)*

## పౌలు శిక్షణా విధానం నుండి ఆరు సూత్రాలు

- శిక్షణనిచ్చే శిక్షకులకు మరియు శిక్షణ పొందుతున్న క్రొత్త నాయకులకు మధ్య ఒక విధమైన తండ్రి కొడుకుల సంబంధం ఉండాలి. మీ సంస్కృతిలో అటువంటి సంబంధాన్ని ఏమంటారు?
- అధిక అనుభవమున్న నాయకులు తమ సంఘంలోనూ ఇతర క్రొత్త సంఘాలలోనూ క్రొత్త నాయకులకు శిక్షణ నివ్వాలి.
- శిక్షణ పొందేవారు వెంటనే మరికొందరు క్రొత్త నాయకులకు శిక్షణనివ్వాలి.
- శిక్షణ పొందే వారికుండవల్సిన ప్రాముఖ్యమైన అర్హత ఏమిటంటే “నమ్మకంగా ఉండడం” అంటే తమ శిక్షణను ఆచరణలో ఉంచడం.
- శిక్షకులు తమ శిష్యుల సంఘాలను గూర్చి తెలుసుకొని వారి కొరకు ప్రార్థించాలి.

- శిక్షకులు వివిధ సంఘాల మరియు వారి నాయకుల అవసరతలనుబట్టి శిక్షణా పాఠాలను వ్రాయాలి.

**2. మీ జతపనివారితో కలిసి రాబోవు వారంలో చేయవల్సిన పనుల ప్రణాళిక తయారు చేయండి.**

మీ వద్ద శిక్షణ పొందుతున్న నాయకులు ఇతర నాయకులకు శిక్షణనిచ్చేలా ఏర్పాటు చేయండి మరియు ఈ పాఠం యొక్క కాపీలను వారికి అందించండి.

కటుంబ యజమానులను లేదా పెద్దలను దర్శించండి. తమ కుటుంబాలను ప్రార్థనతోనూ ఆరాధనతోనూ నడిపించేలా వారికి శిక్షణనివ్వండి.

సువార్త ఎక్కడ వ్యాపిస్తుందో చర్చించి, గృహ కూడికలకు ఎవరు నాయకత్వం వహించగలరో గుర్తించండి.

శిక్షణ పొందుతున్న నాయకుల సహవాసాలకున్న అవసరాలేమిటో అడిగి తెలుసుకొండి. వాటికి తగిన అధ్యయన ఎక్కడైనా దొరికితే సంపాదించండి లేదా మీరే వ్రాయండి.

మీ వద్దనున్న అధ్యయన పాఠాలు అవసరమమైనప్పుడు వెంటనే తీసుకోగలిగేలా దాచిపెట్టండి. వాటిని ఇతర సేవకులతో పంచుకొండి.

**3. రాబోయే ఆరాధన సమయం కొరకు మీ జతపని వారితో కలిసి కార్యక్రమం రూపొందించుకొండి.**

యేసు క్రొత్త నాయకులకు ఎలా శిక్షణ నిచ్చాడో వివరించండి. (పైన ఇవ్వబడిన బైబిల్ వాక్యాలను మరియు ప్రశ్నలను ఉపయోగించండి)

పౌలు మరియు తిమోతి క్రొత్త నాయకులకు ఎలా శిక్షణనిచ్చారో, మనం కూడా ఆ పని ఎలా చేయగలమో వివరించండి.

పిల్లలు తాము సిద్ధపర్చుకొన్న అంశాలను ప్రదర్శించాలి.

క్రొత్త నాయకులకు శిక్షణనిచ్చేవారు వారి అభివృద్ధిని మరియు వారి అవసరాలను ఎప్పటికప్పుడు తెలియజేయాలి.

**ప్రభురాత్రి భోజనం :** పరిచయం చేయడానికి సంఖ్యాకాండం 9:1–2 చదివి వివరించండి.

- దేవుడు తన ప్రజలను బానిసత్వం నుండి విడుదల చేసిన తర్వాత ఒక సంవత్సరానికి క్రొత్త నాయకులు పస్కా పండుగ ఆచరించడంలో వారికి నాయకత్వం వహించారు. ఒక గొర్రెపిల్ల రక్తం తమ జ్యేష్ఠ సంతానాన్ని ఎలా కాపాడిందో వారు జ్ఞాపకం చేసుకొన్నారు.
- ఈ పండుగకు యేసు క్రొత్త అర్థం చెప్పాడు. ఆయనే మన పస్కా గొర్రెపిల్ల.

ఇద్దరు లేదా ముగ్గురుగా కూడి ప్రార్థించి, నాయకులకు శిక్షణ నిచ్చే విషయమై ప్రణాళికలు తయారుచేసి ఇతర నగరాలకు సువార్తను పంపించాలి.

**ఒక బోధకుని** నియమాన్ని జ్ఞాపకముంచుకొండి. “నేను క్రీస్తును పోలి నడుచుకొన్న ప్రకారం మీరు నన్ను పోలి నడుచుకొండి” (1 కొరింథి. 11:1).

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net